చిత్రభూమి

జగపతి పిక్చర్స్‌వారి 3వ చిత్రానికి శ్రీ సారథీ స్టూడియోస్‌లో ప్రారంభోత్సవం

హైదరాబాద్!

"అన్నపూర్ణ", "ఆరాధన" చిత్రాలను నిర్మించి విశేషంగా ఆంధ్రప్రజానీకం ఆదరాభిమానాలను చూరగొన్న జగపతి పిక్చర్స్‌వారు తమ 3వ చిత్రానికి క్రిందటి శుక్రవారం నాడు శ్రీ సారథీ స్టూడియోస్‌లో ప్రారంభోత్సవం చేశారు స్టూడియోలో అత్యంత్తగా నిర్మించబడిన ఫ్లోర్‌లో పురోహితుల వేద మంత్రోచ్చారణల మధ్య ప్రారంభోత్సవం జరిగింది. ఈ చిత్రానికి శ్రీ వి. మధుసూదనరావు దర్శకత్వం క్రింద శ్రీ రాజేంద్రప్రసాద్ నిర్మిస్తున్నారు. ఇందులో నాగేశ్వరరావు వి. సరోజాదేవి, జగ్గయ్య, రేలంగి, రమణారెడ్డి, గుమ్మడి మొదలైన వారు నటిస్తున్నారు. "అగ్ని సంస్కార్" అనే బెంగాలీ నవలనాధారంగా ఈ చిత్రం నిర్మించబడుతోంది.

నెల్లూరు వ్యాపారస్థులు, మైకా వ్యాపారస్తులు అయిన గోగినేని వెంకటేశ్వరరావు ముహూర్తం "షాట్"కు కెమెరాను ఆన్ చేశారు. నవయుగ ఫిలిమ్స్ మేనేజింగ్ పార్టనర్ శ్రీ శ్రీనివాసరావు "కాపర్ షాట్"నా వ్యవహరించారు. మూటింగులో నాగేశ్వరరావు వి. సరోజాదేవి పాల్గొన్నారు.

ఈ చిత్రానికి ఆత్మీయ సంభాషణలను వ్రాశారు పాటలను ఆత్రేయ, సి. నారాయణరెడ్డి వ్రాశారు. సంగీతం మహాదేవన్ సమకూర్చుతున్నారు ఇప్పటికి నాలుగు పాటలను మద్రాసులో రికార్డు చేయడం కూడా జరిగింది. కెమెరాను సి. నాగేశ్వరరావు, కళను జి. సుబ్బారావు నిర్వహిస్తున్నారు.

ఆహ్వానితులకు పత్రికా ప్రతినిధులకు శ్రీ రాజేంద్రప్రసాద్ స్వాగతంచెప్పారు. విలేకరులతో మాట్లాడుతూ 1964 జనవరికల్లా నిర్మాణం పూర్తిచేయ సంకల్పించినట్లు ఆయన అన్నారు

ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకొని, సాధారణంగా అందరూ అల్పంగా చూసే చిన్న తరహా టెక్నీషియన్లకు ఒక ప్రత్యేకతగా నిర్మాతలు మాతన వస్త్రాలను బహూకరించారు,

ఆంధ్రప్రదేశ్ అంతటా వాణీఫిలిమ్స్ ద్వారా ఈ చిత్రం విడుదలవుతుంది.

ఎస్. ముఖర్జీ నిర్మిస్తున్న "లీడర్" చిత్రంలో వైజయంతిమాల, దిలీప్‌కుమార్

"లీడర్"

నిర్మాత ఎస్. ముఖర్జీ ఫిల్మాలయా స్టూడియోస్, ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మిస్తున్న "లీడర్" చిత్రం నిర్మాణం పూర్తి కావచ్చింది ఆగ్రా, ఉదయపూర్ మొదలైన చరిత్రాత్మక స్థలాలలో చాలా భాగం షూటింగు పూర్తి చేయబడింది. ఆగ్రాలో తాజ్‌మహల్ వద్ద దిలీప్ కుమార్, వైజయంతిమాలతో ఒక పాటను చిత్రీకరించారు.

దిలీప్, వైజయంతీమాలతో వందమందికిపైగా జతలతో ఒక డ్యాన్సు పాట కూడా చిత్రీకరించారు ఇందులో వైదీస్, స్పానిష్ ఆరేబియన్ రాక్ ఎన్ రోల్, భారతీయ నృత్యాలు అన్నీ మిళితం చేయబడి వున్నాయి. సోహన్ లాల్ ఈ నృత్యానికి దర్శకత్వం వహించారు.

రామ్ ముఖర్జీ దర్శకత్వం క్రింద తయారవుతున్న ఈ చిత్రంలో జయంత్, నజీర్‌హుస్సేన్, ఇందిరా బన్సాల్, లీలా మిశ్రా మొదలైన వారు కూడా నటిస్తున్నారు, షకీల్ బదాయునీ వ్రాసిన పాటలకు నౌషాద్ సంగీతం సమకూర్చారు. "గంగాజమునా చిత్రానికి ఛాయాగ్రహణం నిర్వహించిన జాజాసాహెబ్ ఈ చిత్రానికి కూడా ఛాయాగ్రాహకులు.

* * *

"కోబ్రాగర్ల్"

రేఖాచిత్ర వారి "కోబ్రాగర్ల్" (నాగ్—రాణి) ఈ నెల ఆఖరి వారంలో ప్రకాశ్ పిక్చర్స్‌ద్వారా బంటనగరాలలో విడుదలవుతోంది.

గేవాకలర్‌లో బాసాభాయ్ భట్ దర్శకత్వం క్రింద తయారైన ఈ చిత్రంలో మహిపాల్ రాగిణి, ఉల్హాస్ తివారీ మొదలైన వారు నటించారు. ప్రేమ్‌ధవన్ వ్రాసిన పాటలకు ఎస్.ఎన్. త్రిపాఠి సంగీతం సమకూర్చారు.

కోల్పోయిన తన స్వాతంత్ర్యాన్ని తిరిగి సంపాదించుకోడానికి దుష్టశక్తులన్నిటినీ ధైర్య, సాహసాలతో ఎదుర్కొని విజయాన్ని సాధించిన ఒక స్త్రీ గాథ ఈ చిత్రానికి కథావస్తువు.

* * *

"షరాబీ"

బ్లాక్ అండ్ వైట్ మువీస్‌వారు నిర్మిస్తున్న "షరాబీ" చిత్రం షూటింగు పూర్తయింది. ఇప్పుడు ఎడిటింగ్ జరుగుతోంది. ఇందులో దేవానంద్, మధుబాల, లలితాపావర్, డెయిసీఇరానీ, బదీప్రసాద్, కే.శే. రాధాకిషన్ నటించారు. రాజఋషి దర్శకత్వం క్రింద తయారయిన ఈ చిత్రానికి మదన్ మోహన్ సంగీతం సమకూర్చారు. పాటలను రాజేంద్రకృష్ణ సంభాషణలను ఉమేష్ కుమార్ వ్రాశారు.

* * *

గాంధీజీ చలనచిత్రాన్ని నిర్మించడానికి బ్రిటిష్ నిర్మాతకు ప్రభుత్వ అనుమతి

మహాత్మాగాంధీ జీవిత చరిత్రను చలన చిత్ర రూపంలో నిర్మించడానికి బ్రిటిష్ నటుడు, నిర్మాత శ్రీ రిచర్డ్ ఎటెన్‌బరోకు కేంద్రప్రభుత్వం అనుమతి నిచ్చింది. ఈ చిత్ర నిర్మాణానికి రమారమి రెండుకోట్ల రూపాయలు ఖర్చు కాగలవని అంచనా వేయబడింది. కేంద్ర ప్రభుత్వం స్క్రిప్టును క్షుణ్ణంగా పరిశీలించింది. త్వరలో నిర్మాణం ఆరంభమవుతుంది.

* * *

నెదర్లాండ్ డాక్యుమెంటరీ

లీడర్‌డన్‌లోని గ్లాస్ ఫ్యాక్టరీపై తీయబడిన డాక్యుమెంటరీ వర్ణ చిత్రం తాలూకు వేయవ కాపీని ఇటీవలే ప్రింట్ చేశారు. పది నిమిషాల పాటు చూపబడే ఈ చిన్న డాక్యుమెంటరీ చిత్రం వందొమ్మిది వందల ఏభై వాలుగులో నిర్మించబడింది. ఇంతవరకూ అనేక అంతర్జాతీయ చలనచిత్ర ప్రదర్శనలతో ప్రదర్శించబడి ఉత్తమ బహుమతులు పొందింది. హాలీవుడ్‌లో ఆస్కార్, బెర్లిన్ ప్రదర్శనలలో సిల్వర్ బేర్ దీనికి లభించాయి.

* * *

"కొడుకులు-కోడళ్ళు"

మధు పిక్చర్స్‌వారి "కొడుకులుకోడళ్లు" చిత్రం ఈనెల 15వ తేదీన సెన్సార్ అయింది, ఈ చిత్రంలో సావిత్రి, రాజసులోచన, కన్నాంబ, ఎస్.వి. రంగారావు, శివాజీగణేశన్, మున్నగువారు నటించారు. భీమ్‌సింగ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం జూలై నెల మొదటి వారంలో ఆంధ్రదేశమంతటా నవయుగ ఫిలిమ్స్ ద్వారా విడుదల కాబోతున్నది.

స్కెచ్

జాతక ఫలితాలు

శావన్నట్లు ఇక్కడనుంచో!!" అన్నా. నమస్యయిలా వరిష్కారపోతుందేమోనని "ఇదేమిటిరోయ్! నీవద్దతి మరీ బాగుంది!.... ఇక చెవులు. కళ్ళు మనవి శావనుకోమంటున్నావు. ఇదెక్కడి తెలివిరా!!" అన్నాడు ఇకపైన మాట్లాడితే చెవులు ముక్కులు మూసి ఒక్కుల హూవంచేస్తా నన్నట్లు చూస్తూ. నాకు ఒళ్ళు కంపరమెత్తింది. వాడికిక కోపమొస్తే మనిషికాదని తెలుసు. అసలే ఆచారికి భవిష్యత్తంటే చాలా తెలుసుకోవాలనే కుతూహలం. అందుకని వాడటు లాగుకున్నాడు. అడకత్తెరలో పోకచెక్కలా తయారయింది నా పరిస్థితి. "ఇదిగో విశ్వం! ఒక్కమాట చెప్తా వింటావూ...." అన్నా నెమ్మదిగా. "నువ్వికడ్నించి ముందు కదులు ఒక్క మాటకాదు వెయ్యిచెప్పినా వింటా. నామాట ముమ్మ. వీళ్ళు చెప్పేదంతా భాష్....ఉత్తమోసం.... పచ్చి అబద్ధం అన్నాడు" పూనకంవచ్చిన వాడు ఊగుతున్నట్లుగా. "విశ్వం! నీవు కాదుగదురా చెప్పించుకుసేది" అన్నా. మార్పు ఏమైనా వీడిలో కలుగుతుందేమోనని. "వాడు ఊరికినే చెప్పినా చెప్పించుకోను. కాళ్ళుపట్టుకొనిచెప్పినా వినను" రోషంపెరుగుతూ అన్నాడు. "ఇదిగో అబ్బాయి! నీవు డబ్బులివ్వందే చచ్చినా వాడుచెప్పడు. అందులో నీబోటివాడికి ఇన్నలేవు చెప్పడు...." అన్నా. "వాడితరఫునమాట్లాడుతూ నేనే అక్కరలేదంటూంటే వాడు చెప్పేదేమిటోయ్" అనితననిసమర్థించుకున్నాడు. ఆచారిగాడు మాలోకంలోలేదు. వాడు కాళ్ళని మాదగ్గరపడేసి ముఖాన్నీ, చెవులని వాడిదగ్గర పడేశాడు. మేమిద్దరం అసలు వింటామా వద్దా మేము జాతకం చెప్పించుకోవడం కాకపోయినా ఇంకొకళ్ళకి చెప్తూంటే అయినా అని వాదించుకుంటున్నాం .... విశ్వంగాడు తన భగీరథపట్టుమాత్రం వదలలేదు. ఇంతలో ఆజ్యోతిష్కుడు తనపని ముగించాడు. ఇక మమ్మల్ని వీక్షించసాగాడు విశ్వంగాడు తిడ్డులా .... క్యాస్టరాయిలులా....కుమ్మబంకలా....జోరీగలా .... చెప్పులోరాయిలా అంటుకొని సోదిపెట్టి ఇక్కడ్నించిరారా!!!" అని ఏడిపించుకొని (ఇంకా నాకుమాటలు రావడంలేదు) వేధించుకొని తింటున్నాడు. ఒక్కసారి ఒళ్ళుమండి "నీవు రోడ్లమ్మడి చావు. నేనుచచ్చినా రాను. ఈ చెట్టుక్రింద ఇక్కడేవడుంటా, కావాలంటే వచ్చేటప్పుడు మమ్మల్నిపిలు అందరం కలిసి కాలేజీకి వెళ్దాం. అంతే....." కోపం వచ్చి శపిస్తూ అన్నా ఇకలాభం లేదను కుని [illegible] మమ్మల్ని విడిచి తుర్రు అయినా ఉండడని నాకు తెలుసు. మధ్య మధ్య నన్ను లాగుతూ అలాగే నుంచున్నాడు. ఆజ్యోతిష్కుడికళ్ళు నా కళ్ళా ఆచారికన్నా ముందు మావిశ్వం మీద పడ్డాయి. విశ్వం ముఖాన్ని ప్రక్కకు తిప్పుకున్నాడు. ఆలోపలేవాడి వదనాన్ని అవలోకించిన ఆసిద్ధాంతిగారు "మీరెవరోగాని.... మీముఖ కవళికను బట్టి మంచి భవిష్యత్తు వుంది" అంటున్నాడు. విశ్వం ఏదో వాగబోతూంటే చేయిపెట్టి వాడిచేతిని నొక్కా. కిక్కురుమనక పడున్నాడు. "మీమీ చరువుపూర్తి కాగానే ఓదర్జా వుద్యోగం, అందమైన భార్య, ఊహించనంతనిధి బాటంతట అవే మిమ్మల్ని వెతుక్కుంటూ వస్తాయి. చేతుల్నిక చూపించుకుంటారనిఆశపడుతు అన్నాడు. ఇక మావిశ్వానికి కోపంఆగలేదు" "అఘోరించలే కపోయా వ్" అన్నాడువణకుతూచేసుచేతులునొక్కినా అగకుండా. "మావాడిబుద్ధే అంత" అని వాడితరఫున నేను క్షమాపణ చెప్పుకుంటూ వాడిని, ఆచారిని రోడ్డుమీదికి లాక్కెళ్ళా. ఆచారిగాడి ఫేస్ నయాపైసంత అయింది. "విరుచుకుపడేవాడికి ఊరికినే చెప్పేకన్నా ఓ తెల్లబేడా పారేస్తా నాకు చెప్పరాదూ" అన్నాడు. చిన్నబోతూ, "మహాదాన బుద్ధి ఏడ్చిందిలేవోయ్" తెల్లబేడా పారేస్తాడట. అక్టోబరు 1వ తారీకు తర్వాతగదా.... అని "హేళనచేస్తూ అన్నాడు విశ్వం. "నీబోటివాడికి ఊరికేచెప్తే ఏంలాభం.... నాబోటివాడికి చెప్తేనన్నా తెల్లబేడ కౌతుకంతో.

"అనాడు మనం ముగ్గురం మసూరి దర్గాదగ్గర చెట్టుకింద నున్న జ్యోతిష్కుడి దగ్గరికెళ్ళాం జాబకంలేదూ!. వాడేవో నాముఖం చూసి ఏదేదో వాగాడుగదరా. అప్పుడు నాకేమిటోగాని ప్రముఖంగా వున్నా రాతంతా వాడన్న మాటలే జ్ఞాపకం వచ్చాయిరా నరే....ఆ సంవత్సరం బి.ఏ., పరీక్ష ప్యాసయి మనం ముగ్గురం విడిపోయాంగదరా!.... ఆ తర్వాత నేను ఎమ్.ఎ., కట్టడం ప్యాసవడం జరిగింది. ఓనాడేమయిందో తెలుసా నేను బొంబాయిలో వున్నప్పుడు ఈ జ్యోతిష్కుడి మాటలువాకు జ్ఞప్తికి వచ్చాయి. అనాడునీతో అన్నట్లు ఉత్తమోసం....వచ్చి అబద్ధం... అనుకున్నా మనసులో గాని ఆమాటలే నన్ను వేధించసాగాయి. అప్రయత్నంగా అంతు నాకే తెలియకుండా నేను ఆ మూడు (అంటే వాడు చెప్పిన రద్దాపుద్యోగం, మజా అయిన అమ్మాయి, ఊహించనంతా ఖజానా) కోసం చేయడం మొదలెట్టారు ఏమీ పనిలేకుండానే కేవలం ఈ నెర్పీ కోసమేనాగపూరు, ఢిల్లీ కలకత్తా అన్నీ తిరిగామరా" అమాయకంగా చెప్పుకుపోతున్నాడు ఈ మాటలు వింటూన్న ఆ అమ్మాయి ఒక్కసారి ఫక్కుమనినవ్వింది, ఊరుకోమన్నట్టు అమెకు సంజ్ఞచేసి తిరిగి చెప్పడం మొదలెట్టాడు, చివరికి విసిగి వాడిని నానా తిట్లు మనసులో తిట్టుకొని ఇంటిపట్టున తేరదామని గుంటూరు ప్రయాణం అయివచ్చాను, వచ్చినరోజే వాడిమాటలు ఫలితమో లేక నా అదృష్టమోగాని ఎవరో ముగ్గురు వ్యక్తులు ఉదయమేవచ్చి మా కాలేజీతో ఒక లెక్చరర్ పోస్టుఖాళీగావుందని అందుకు మీరు ఆ పోస్టుతో ఇక నుంచి పెర్మనెంటుగా పనిచేయమనిఅంటూ ప్రాధేయపడ్డారు. అసలే ఉద్యోగం లేదుగదాని వెంటనే ఒప్పుకున్నా ఇకపోతే వివాహం సంగతి నేను యింటికి తిరిగివచ్చే సరికల్లా మా అమ్మ "ఓరే విశ్వం! మనయింటి ఎదురు అమ్మాయి సరోజతో నువ్వు చిన్నతనంలో ఆడుకున్నావుగదా ఆ అమ్మాయినే నీకిచ్చి వివాహం చేయాలని సంకల్పించాం" అంది అమ్మనునిర్ఘాంతపోయా నేను "అన్న విశ్వంమాటలతో ఆ ప్రక్కనున్న ముగుదచెక్కిళ్ళమీద గులాబీలు మొలిచాయి "ఇకళుభస్యం శీఘ్రం అన్నట్లు ఆ మాసాంతంలో వివాహం అయిపోయింది దర్జా అయిన లెక్చరర్ వుద్యోగం వచ్చింది. ఇకపోతే ఓ నాడు నేను కాలేజీలో పాఠం చెప్తూండంగా నాకొక టెలిగ్రాంవచ్చింది. అందులో మా మామయ్య (మా అమ్మ తమ్ముడు) మరణించాడని వెంటనే రావాల్సిందని వుంది. వెంటనే బయలుదేరా. పిల్లలులేని మా మామయ్య చనిపోతూ తన యావదాస్తీ ముద్దుల మేనల్లుడైన నాకు వ్రాసి పోయాట్ట. చూచావ్ అదృష్టమంటే అలాకలిసిరావాలి. జాతకమంటే నాకాట్టే నమ్మకం కలగలేదుగాని [illegible] కోసం వాడుతూ "అన్నాడు పర్యవసానం తెలుపుతూ," ఆరి! తంతే గారెల బుట్టలో పడ్డట్టు ఒడ్డాంట్లోంచి ఇంకోదాంట్లోకి తన్నుకుపోయావన్నమాట. ఇప్పుడైనా నమ్ము జాతకాలాన్ని అంటూ తెలివాడ రాగానే దిగివెళ్ళిపోయా. వాడు బండి మారి విశాఖపట్నానికి సతీమణితో పహా వేసంగి గడప డానికి వెళ్తున్నాట్ట. జాతక ఫలితం.....చూశారా!.....

ఎన్నికల ప్రహసనం

(4వ పేజీ తరువాయి)

కమ్యూనిస్టు పార్టీకి ప్రజలపైవున్న అధికారాన్ని దృష్టియందుంచుకొనీ చూస్తే ప్రస్తుతం జరుగనున్న ఈ ఎన్నికలు గూడా యిది వరకు జరిగిన బాటికి మించివుండవని చెప్పవచ్చు. జాతీయ ప్రజా కాంగ్రెస్ అన్నది ఒక మట్టిబొమ్మ. అధికారాన్నీ పార్టీ కేంద్రానికే వున్నాయి ముఖ్యమైన ప్రశ్నలన్నిటినీ అరుగురు — అధ్యక్షుడు మానో, రియూపాపోఫీ, ప్రధాని చౌఎన్ లాయ్, పార్టీ కేంద్రాల సెక్రటరీ జనరల్ స్కుమించి పైహోదాలలోవున్నవారు నిర్ణయిస్తారు అని ధైర్యంగా మాట్లాడగలిగిన వారు చెప్పారు. అందుకే వీరికి "రైటిస్టులు" అని పేరివ్వబడింది.

చౌఎన్-లై మాటలు, చేతలు

(8వ పేజీ తరువాయి)

సరిహద్దు తూర్పు విభాగంలోకి చైనా పెట్రోల్స్ ప్రవేశించారు. ఆగస్టు నెలలో చైనా సైన్యాలు అడక్‌లో కొత్తగా మూడు గస్తీ కేంద్రాలను యేర్పాటుచేసి, దగ్గరలో వున్న సైనిక స్థావరాలలో బాటిలు పుతూ రోడ్లను నిర్మించాయి. సెప్టెంబరు 13న మరోసారి చైనా వారు జరెస్ లా మీదుగా విక్కింలోకి ప్రవేశించారు.

గాల్వన్ లోయ సంఘటన

1962 లో అక్టోబరు 20 వ పెద్ద పెట్టున దండయాత్రి జరపటానికి ముందు చైనా వారు మనలను భయపెట్టుతూ అనేక వర్యలుతీసుకున్నారు. ఆ సంవత్సరారంభంలో చైనా సివిల్ సైనిక అధికారులు శాంగ్టూకు సమీపంలో సరిహద్దును దాటి రాయ్ గ్రామానికి వెళ్ళారు. కారకోరం కనుమ నుంచి శాంగ్కా కనుమ వరకు ఆ ప్రాంతమంతా గస్తీ తిరగాలని ఉత్తర్వు చేశామని ఏప్రిల్ 30 న చైనా సివిల్ ప్రభుత్వం ప్రకటించింది. భారత భూభాగంలో యేర్పాటు చేయబడిన భారతీయ సైనిక గస్తీ కేంద్రాలను రెంటిని తొలగించమని కోరింది. భారత ప్రభుత్వం దీన్ని మన్నించకపోతే చైనా ప్రభుత్వం సరిహద్దు అంతటా గస్తీ చర్యలు ఆరంభించగలదని తెలిపింది.

మేలో చైనావారు భారతభూభాగంలో స్పాంగూర్‌కు ఆగ్నేయంగా పదిమైళ్ళ దూరాన కొత్తగా ఒక గస్తీ కేంద్రాన్ని ఏర్పాటుచేశారు. ఆ తర్వాత జూలైలో చైనావారు గాల్వాన్ నదికి సామీపంలో ఉన్న భారతీయ గస్తీ కేంద్రాన్ని చుటుముట్టారు. ఆగస్టు 14నచైనా సైనికులు పాంగాంగ్ సరస్సు ప్రాంతంలో యులావద్దనున్న భారతీయ గస్తీ కేంద్రంపైన తుపాకులు పేల్చారు చౌలతీ లేగ్ ఓర్కిక ఆగ్నేయంగానుమారు 33 మైళ్ళ దూరంలో నిత్య విధులను నిర్వహిస్తున్న భారతీయ పెట్రోల్‌ను చుట్టుముట్టడానికి చైనా సైనికులు గస్టు 26న ప్రయత్నించారు.

1960 ఏప్రిల్ 25న చైనా ప్రధాన మంత్రి యిచ్చిన వాగ్దానాన్ని అతిక్రమించి చైనా సైన్యాలు సెప్టెంబరు 8న మంచి బలంతో మెక్ మెహోన్ రేఖను దాటాయి. ఆ తర్వాత అక్టోబరు 20న పెద్ద పెట్టున దురాక్రమణ జరిగింది.

పైన తెలుపబడిన అంశాలు ఒక విషయాన్ని సూచిస్తాయి. భారత దేశానికి తాను చేసిన వాగ్దానాన్ని పాటించాలని శ్రీ చౌఎన్‌లాయ్ ఎన్నడూతలంచలేదు. భారతదేశంలో చైనాస్నేహాన్ని గురించి చైనా శాంతికాముకతను గురించీ శ్రీ చౌఎన్ లాయ్ ముచ్చటించినప్పుడల్లా అది భారత సరిహద్దులో అటుతర్వాత చైనా జరువనున్న దురాక్రమణ చర్యలను కప్పిపుచ్చుటానికి అన్నట్లు వుంది.

అంగరక్ష

మన ఎముకలను కాపాడుకోటం ఎలా?

మనిషి మాంసంకప్పుకొన్న ఎముకల గూడు మనిషికి ఒక ప్రత్యుపమైన ఆకారాన్నిఇచ్చే మూలవస్తువు అస్థిపంజరమే. నైన్త్‌క్లాసులోనో, మెడికల్ కాలేజీలోనో అస్థిపంజరాలను చూసి పిల్లలేకాదు పెద్దలుకూడా భయపడతారు ఆ అస్థిపంజరాలే రకరకాల తోళ్ళు కప్పుకొని అందాల భరిణలలా ఎలా ప్రేమపాత్రులవుతారు సుమండీ! మనిషికి ఆకారాన్ని ఇవ్వటమేకాకుండా పటుత్వాన్నికూడా ఇస్తాయి.

ఎముకలు తెల్లగా, గట్టిగాఉంటాయి. కొన్ని పొడుగుపీ, కొన్ని పొట్టివీ,శరీరంలోని ఎముకలు ఒకదానికొకటి చలనాలు విలయ్యేలాగాఅతకబడివుంటాయి, ఈ సంధి స్థానాలేకీళ్ళు, కీళ్ళను ఎలా రక్షించుకోవాలో గతవారం తెలుసుకున్నాంకదూ?—ఎముకల నిర్మాణం బహు విచిత్రంగా ఉంటుంది. అవి బయట ఎంతగట్టిగా ఉంటాయో లోపల అంత మృదువుగా వుంటాయి, లోపల ఎఱ్ఱ గుజ్జుఉంటుంది, ఇది రక్తంలోని కణాలు తయారయే కర్మాగారం, దీని చుట్టూ ఉండే గట్టిపదార్థంలో కాల్షియం ఫాస్ఫరస్ లవణాలు ఎక్కువఉంటాయి.

ఎముకలు పుష్టికరంగా, ఆరోగ్యంగా ఉండాలంటే కాల్షియం, ఫాస్ఫరస్, విటమిను డి. అవసరం. పాలు, చేపలు, కోడిగ్రుడ్లు రోజూ పుచ్చుకుంటూ ఉండాలి. ఎముకల ఆరోగ్యం పారాథైరాయిడ్ అనే విసాళ గ్రంథిమీద కొంతవరకూ ఆధారపడిఉన్నది. మన ఎముకలను ఆరోగ్యంగా ఉంచుకోవాలంటే క్రిందిసూచనలు పాటించాలి.

1. విటమిను డి. లోపంవల్ల చిన్న పిల్లలలో "రికెట్స్" అనే వ్యాధి వస్తుంది. పిల్లలు కీణించి, గిటకబారిపోయి, ఎముకల గూళ్ళగా తయారవుతారు. కాళ్ళు వొంగిపోయి, దొడ్డి కాళ్ళు ఏర్పడుతాయి. చేతిమనికట్లు దగ్గరా,కొమ్ము ఎముకలదగ్గరా వాపులు వస్తాయి. విటమిను డి. లోపవలా మాంస కృత్తులూ, ఖనిజలవణాలూ కూడా లోపించటం వల్ల ఈ దుస్థితి ఏర్పడుతుంది సమీకృతాహారంతీసుకుంటే ఈ వ్యాధి రానేరాదు. విటమిను డి. పాలు చేపలు, చేపనూనె, క్రోడిగ్రుడ్లువగైరాలలో మనకు లభిస్తుంది, సూర్యరశ్మి నుంచికూడా విటమిను డి, ని తయారు చేసుకునేశక్తి మన శరీరానికి ఉన్నది.

2. కాల్షియం, ఫాస్ఫరస్‌లుకూడా ఎముకలపుష్టికి చాలా అవసరం. ఇవి పాలు పండ్లు, కూరగాయలు వగైరాలలో మనకు లభిస్తాయి. ఇవి లోపిస్తే ఎముకల గట్టితనం తగ్గుతుంది.

3. గర్భిణుల ఆహారంలో ఈ పదార్థాలు లోపిస్తే పిల్లల ఎముకలు పుష్టికరంగావుండవు. కాబట్టి గర్భిణులుపాలు ఎక్కువగా తాగాలి.

4. ఎముకలు ఎంతగట్టిగా ఉన్నప్పటికీ కాలుజారి క్రిందపడ్డప్పుడో కారు క్రింద పడ్డప్పుడో కర్మాగారాలలో గుడ్డలలో అడ్డి, ఆఫాగం కదలకుండా బద్దలువేసి కట్టు కట్టాలి.

7. ఒక్కొక్కపుడు తగిలే దెబ్బల వల్ల ఎముకలు విరగకపోయినా, చుట్టూ రక్తం గూడుకట్టటం, క్రిముల కాలవాలమై శల్యవిదాహం ఆస్థియో మయలైటిస్ ఏర్పడటం జరగవచ్చు.

8. శరీరం వ్యాధి నిరోధకశక్తి తగ్గినప్పుడు ఇతర ఆవయవాల టాన్సిల్సు ముక్కు ప్రక్కన ఉన్నగాలిగదులు, దంతాలు వగైరాల వైదాహస్థితులలో ఆక్రిములు ఎముకలలో చేరి శల్యవిదాహాన్ని కలిగించవచ్చు, మన శరీరంలో ఇలా చీముపట్టిన క్రిముల మూలస్థానాలను ఆపరేషనువల్ల తీసివేయించుకుంటే వీటివల్ల రాగల ఇతర విషమ ఫలితాలను అరికట్టవచ్చు.

9. శల్యవిదాహం తరుణ వ్యాధిగా వైనా రావచ్చు; దీర్ఘవ్యాధిగావైనా రావచ్చు. తరుణ వ్యాధిగా వచ్చినప్పుడు పెద్ద జ్వరమూ, బాధా ఉధృతంగా వస్తాయి, దీర్ఘవ్యాధిగా సంభవించినప్పుడు, క్షయ మూల వ్యాధి లక్షణాలు గోచరిస్తాయి.

10. క్షయవ్యాధి అంటే కేవలం ఊపిరి తిత్తులవ్యాధి అనే సామాన్యజనుల అభిప్రాయం కానీ క్షయ శరీరంలో ఏ అవయవానికైనా రావచ్చు. ఇది ఎముకలలోకూడా సంభవించటంకద్దు. ఇతర అవయవాల క్షయను త్వరగా పొడగట్టి, చికిత్సచేస్తే ఎముకల క్షయను నిరోధించవచ్చు.

11. ఎముకలలో వాపులూ, దుర్వాసాలూ వచ్చినప్పుడు వెంటనే వైద్యసలహా పొందాలి.

12. ఎముకల లోపలి ఎఱ్ఱగుజ్జును తీసి పరీక్షిస్తే కొన్ని వ్యాధుల నిర్ణయం సులువుగా జరుగుతుంది.

13. కొన్ని వ్యాధులలో ఎముకల ఎఱ్ఱ గుజ్జులో మార్పులువస్తాయి వీటిలో రక్తకణాల ఉత్పత్తి తగ్గుతుంది. దీనివల్ల రక్తహీనం సంభవిస్తుంది.

14. ఎముకలకు దెబ్బలు తగలకుండా ఆహారంలోపాలవల్ల పటుత్వం తగ్గకుండా శల్య విదాహం ఏర్పడకుండా, క్షయలాంటి వ్యాధులు రాకుండా జాగ్రత్తపడుతూ కోటం మనచేతిలో ఉన్నవనే!

డాక్టర్ గుంటుపల్లి రాధాకృష్ణమూర్తి

ప్రమాదాలు జరిగినప్పుడో ఎముకలు విరగడం సహజమే. ఈ ప్రమాదాలన్నీ తగిన జాగ్రత్తవహిస్తే నివారింపగలిగిన వేగా?

5. ఎముకలు విరిగినప్పుడు డాక్టరు దగ్గరకువెళ్ళేలోగా చేయవలసిన ప్రథమ చికిత్స చాలాముఖ్యమైనది. విరిగినఎముకలకాలో చెయ్యో కదిలితే ప్రాణాంతకంగా ఉంటుంది. అదీకాక విరిగినభాగాలు కదిలి స్థానంతప్పితే గాయం మానటం కష్టతరమవుతుంది. కాబట్టి ఆ భాగం కదలకుండా రెండువైపులా బద్దలువేసి కట్టుకట్టి డాక్టరుదగ్గరికి తీసుకువెళ్ళాలి

6 కాంపౌండ్ ఫ్రాక్చర్ అయినప్పుడు—అంటే లోపల ఎముక విరిగి, బయట గాయంకూడా ఉంటే—ఎక్కువ జాగ్రత్త వహించాలి క్రిములు గాయం ద్వారా ఎముకను చేరితే చికిత్స చెయ్యటంకష్టం. కాబట్టి వీలైనంత త్వరగా డాక్టరు దగ్గరికి తీసుకువెళ్ళాలి గుడ్డకాల్చి పెట్టటం, నీరా పూయటం, నాటుమందు వేయుట, ఆకులు వేసి కట్టటం వగైరాలు మానాలి. గాయంలోనుంచి రక్తం వస్తుంటే, శుభ్రమైన చేవలు, చేవనూనె, క్రోడిగ్రుడ్లువగైరాలలో మనకు లభిస్తుంది, సూర్యరశ్మి నుంచికూడా విటమిను డి, ని తయారు చేసుకునేశక్తి మన శరీరానికి ఉన్నది.

2. కాల్షియం, ఫాస్ఫరస్‌లుకూడా ఎముకలపుష్టికి చాలా అవసరం. ఇవి పాలు పండ్లు, కూరగాయలు వగైరాలలో మనకు లభిస్తాయి. ఇవి లోపిస్తే ఎముకల గట్టితనం తగ్గుతుంది.

3. గర్భిణుల ఆహారంలో ఈ పదార్థాలు లోపిస్తే పిల్లల ఎముకలు పుష్టికరంగావుండవు. కాబట్టి గర్భిణులుపాలు ఎక్కువగా తాగాలి.

4. ఎముకలు ఎంతగట్టిగా ఉన్నప్పటికీ కాలుజారి క్రిందపడ్డప్పుడో కారు క్రింద పడ్డప్పుడో కర్మాగారాలలో

రాజరాజేశ్వరీ వారి "అప్తమిత్రులు"లో కృష్ణకుమారి

చిత్ర సమీక్ష:

ఆప్తమిత్రులు

ఆపదలో ఆదుకొన్నవాడే మిత్రుడు అటువంటి ఆప్తమిత్రులు పూర్వజన్మ సుకృతంవల్ల మాత్రమే లభిస్తారు. శ్రీ రాజరాజేశ్వరీ ఫిలిం కంపెనీవారి "ఆప్తమిత్రులు" స్నేహమనేది ఎంత అమూల్యమైనదో చాటిచెబుతుంది.

ప్రకాశ్, శేఖర్ బాల్యం నుండి స్నేహితులు. కలిమిలేములు అవధులను అతిక్రమించి వారి మైత్రి పెంపొందింది. కలవారిబిడ్డ శేఖర్, లేమిలో పెరిగిన ప్రకాశ్‌ల మైత్రి కృష్ణ, కుచేల సఖ్యత వంటిదని అందరూ అనుకొనే వారు వారిద్దరూ పెద్దవారయ్యారు. శేఖర్ తన కంపెనీలో ప్రకాశ్‌కు ఉద్యోగమిచ్చాడు. ప్రకాశ్ చెల్లెలు, తల్లిని పోషించ వలసిన బాధ్యత ఉన్నది.

కంపెనీ పనిపై బెంగుళూర్‌కు వెళ్ళవలసి వచ్చిన శేఖర్ అశ్వమేధయాగాసక్తుడైన (గుర్రపు పందేల పిచ్చికల) కామేశ్వరరావుగారి అమ్మాయి కోకిలను ప్రేమిస్తాడు. ఆ అమ్మాయి కూడా ఇతనికి మనసిచ్చుకొన్నది తామిరువురు ఒకే ఊరి వారమని తెలుసుకొన్నారు. పోయిన పనిలోనే కాక ప్రేమలోకూడా విజయుడై తిరిగి వచ్చాడు. శేఖర్ తల్లి పెళ్ళి సంబంధాలు చూస్తూ కోకిలనే తన కొడుకుకు చేసుకోవాలని నిశ్చయించింది కామేశ్వరరావు గారికి కూడా సంబంధం నచ్చింది. కాని కోకిల పట్టుదలవల్ల ఈ యత్నానికి భంగం కలిగింది ప్రకాశ్ దుర్మార్గుడని, విశ్వాసఘాతకుడని తల్లి శేఖర్‌కు నూరిపోస్తుంది. మిత్రులమధ్య కలతలు చెలరేగాయి. శేఖరు ప్రమాదవశాత్తూ చేసిన హత్యను తనపై వేసుకొని ప్రకాశ్ జైలుకెళ్ళాడు, ప్రకాశ్ తల్లి తుదిఘడియలలో తన కూతురిని పెళ్ళాడుమని శేఖర్ వాగ్దానం పొందింది. శ